ఘనంగా స్వయంపాలన దినోత్సవం

కృష్ణ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ, గుడెబల్లూర్ పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమకు నచ్చిన పాత్రలను పోషించి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, నిజాముద్దీన్, పాల్గొన్నారు.

నర్వ : మండల పరిధిలోని ఉందేకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి విద్యాబోధనతో చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హెూలీపండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

• ఎస్సై రవినాయక్

నవతెలంగాణ -హన్వాడ

మండలంలో ప్రజలుశాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రవినాయక్ తెలిపారు. ప్రజలపై ఇలాంటి రంగులు చల్లవద్దని పార్టీలకతీతంగా పండగ జరుపుకోవాలని సూచించారు. హెూలీపండుగ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని, అలాగే వాహనదారులను ఇబ్బందుల గురిచేయవద్దని సూచించారు.



హెూలీ.. రంగేళి

• మోదుగుపూలతో రంగులు • రసాయానిక రంగులు ప్రాణహాని

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

హెూలీ పండుగ అనగానే మనకు రంగులు గుర్తొస్తాయి. ఆ రంగులు ఉపయోగించుకోవడంలో ప్రాణహాని ఉందని మనం గుర్తించడం లేదు. గతంలో రసాయనిక రంగులు వాడడంతో కండ్లు పోవడం చర్మ వ్యాధులు రావడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అందుకే పూర్వకాలంలో మోదుగు పూలతో తయారుచేసిన రంగులు మాత్రమే వాడేవారు. దీనివల్ల సహజ సిద్ధమైన రంగులు వాడడంతో ఆరోగ్యంపై ఎటువంటి ప్రభావం చూపకపోవడమేగాక ఎటువంటి ఖర్చులు లేకుండా హెూలీ పండు గను జరుపుకోవచ్చును. ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో పేదలు మోదుగు పూలు పసుపు కుంకుమతో తయారుచేసిన రంగులను హెూలీ పండుగ సందర్భంగా ఉపయోగించుకోవా లని నిపుణులు కోరుతున్నారు. తెలంగాణలో హెూలీ పండుగను సాంప్రదాయబద్ధంగా చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామీణ పట్టణ ప్రజలు ప్రశాంతంగా జరుపుకుంటారు.

ఇలా తయారు చేసుకోండి..

హెూలీ సందర్భంగా మీరు ఇంట్లో పింక్ కలర్ చేయాలనుకుంటే.. దాని కోసం మార్కెట్ నుంచి క్యారెట్లు, బీట్‌రూట్‌లను తీసుకురండి. క్యారెట్, బీట్‌రూట్ రసాన్ని తీసి, కాసేపు వేడి చేయండి. ఆ రసం చిక్కగా అయ్యాక నీళ్లలో కలిపి హెూలీని ఆస్వాదించండి. నీటిలో కలిపిన తర్వాత అది సహజమైన గులాబీ రంగులోకి మారుతుంది. ఎరుపు గులాబీ పూలను ఎండలో ఉంచాలి. బాగా ఆరిన తర్వాత మెత్తగా పొడిచేసి పోలిరంగుగా ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల ఎటువంటి చర్మ వ్యాధులు ఆరోగ్య సమస్యలు రావు. పసుపును తీసుకొని నీటిలో వేడి చేయడం ద్వారా కలరు తయారు చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెూలీ పండుగలు ఉపయోగించే రంగుల పై దృష్టి సారించాలి. ప్రాణాంతకమైన రంగులను వాడకుండా చర్యలు తీసుకోవాలి. సాంప్రదాయ రంగులు మోదుగు పూలతో తయారయ్యే వాటిపై ప్రజలను చైతన్యం చేయాలి.

హెూలీ అనేది రంగుల పండుగ

వసంత కాలంలో వచ్చే ఈ పండుగను భారత దేశంలోనే కాకుండా ఇతర దేశాలలోనూ ఈ పనులను జరుపుకుంటారు. వసంత కాలంలో వాతావరణంలో మార్పులు జరగడంతో వైరల్‌జ్వరం, జలుబు వస్తాయని ప్రజలు విశ్వసి స్తారు. అందుకని, సహజమైన రంగు పొడులను చల్లుకోవడంతో ఔషధంగా పనిచేస్తుందని.. సంప్రదాయంగా రంగులను నిమ్మ, కుంకుమ, పసుపు, బిల్వలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను వాడుతారు. హెూలీ సందర్భంగా, మార్కెట్‌లో రంగులు మాత్రమే కనిపిస్తాయి. ఈ రంగులు మీ జుట్టు, చర్మం రెండింటికి హాని కలిగిస్తాయి. సహజ సిద్ధమైన రంగులను మన పూర్వీకులు వాడేవారు. మోదుగు పూలను ఆరబెట్టడం ద్వారా తయా రయ్యే రంగు శరీర చర్మ రుగ్మతలను సైతం నివారిస్తుంది.

ఇంట్లోనే హెూలీ రంగులు

మీరు మీ చర్మాన్ని రసాయనాల నుంచి రక్షించుకోవాలనుకుంటే.. బయటి నుంచి రంగును తెచ్చు కోకుండా ఇంట్లో సహజ రంగును సిద్ధం చేసుకోండి. ఇంట్లో తయారుచేసే ఈ రంగుల్లో ఎలాంటి రసాయనాలు వాడరు కాబట్టి చర్మానికి హాని కలుగుతుందన్న భయం ఉండదు. క్యారెట్ బీట్రూట్‌ల ద్వారా కలర్ను తయారు చేయవచ్చు.



మోదుగ పూలతో రంగులు..



మోదుగపూలను తెంపి వాటిని ఒకరోజుపాటు ఎండలో ఆరబెడతాం. పువ్వులు ఆరిన తరువాత వాటిని నీటిలో వేసి రెండు గంటలపాటు మరిగిస్తాం. పువ్వులు మరిగేటప్పుడు వాటి నుంచి రంగు బయటకు వస్తుంది. పూర్తిగా మరిగాక ఆ నీటిని గంజిపొడితో కలుపుతాం. మూలిక మొక్కల నుంచి తీసిన గంజిపా డిని ఈ నీళ్లతో కలపడంతో అది మంచి రంగులోకి మారి కలర్ తయారవుతుంది. ఈ హెర్బల్ గులాల్ తయా రు చేయడానికి మీకు పెద్దగా ఖర్చు ఉండదు. సగటున రూ.60 నుంచి 70 రూపాయలకు అవుతుంది. ఈ రంగులకు విదేశాల్లో భలే డిమాండ్ ఉంది.

– గనేశ్, నాగర్‌కర్నూల్

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలకం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్‌హాల్‌లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 11ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసుస్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ.. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వాల్సిందిగా వారికి సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూచట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ మహేష్, ఏఆర్‌డీ ఎస్‌పీ శ్రీనివాసులు, ఏవో రుక్మిణిపాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

• సీఐటీయూ డిమాండ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో గ్రామపంచాయతీ సిబ్బందికి రావాల్సిన పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ అనుబంధ సంఘం కలెక్టరేట్లో ప్రజావాణిలో భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ శ్రీమతి పద్మశ్రీకి, డీపీవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, కరివేన వెంకటయ్య, కందుర్ వెంకటయ్య, వెలకిచ్చెర్ల నరసింహులు జాంగిర్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్న గ్రామపంచాయతీ వర్కర్ల వేతనా లను ప్రభుత్వం తక్షణమే బకాయి చెల్లించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అధికారులకు తెలిపారు. సోమవారం గండీడ్ మండలంలో కార్మికుల స్వాంటేనియస్‌గా ఆందోళన నిర్వహించారని వారు తెలిపారు. తక్షణమే వివిధ గ్రామాల్లో మండలాల్లో బకాయి ఉన్న జీతాలను చెల్లించాలని కురుమూర్తి డిమాండ్ చేశారు.

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి: సీడీపీవో



నవ తెలంగాణ- మిడ్జిల్

మహిళా విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని పురుషులతోపాటు మహిళలు కూడా సమానమైన విధంగా ప్రతి విద్యార్థి ముందుండాలని సీడీపీవో మేహిరునిశా బేగం అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకుంటే భవిష్యత్‌లో స్థిరపడతారని విద్యార్థులకు సూచించారు. పురుషులతో సమానంగా మహిళా విద్యార్థులు కూడా పోటీపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు కల్పన, సావిత్రి, అంగన్వాడీ టీచర్లు నర్మదా తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -మహమ్మదాబాద్

జూలపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి గుడిసెలు అంటుకుపోయి ఇబ్బందుల్లో ఉన్న ఒడ్డె వెంకట్రాములు, ఒడ్డె రాములు కుటుంబాలకు టి.రామ్మోహన్ రెడ్డి పరిగి మాజీ శాసనసభ్యులు, అందుబాటులో లేకపోవడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం. నారాయణ ద్వారా రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కొత్త నారాయణ, రవీందర్, చెన్నయ్య, రుసుంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఊట్కూర్ : మండలంలోని లక్ష్మీ పల్లి, నిడుగుర్తి గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్‌లను సోమవారం సూపర్వైజర్ గీత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని అధికారులను పరిశీలించి వివరాలను అడిగితెలుసుకున్నారు. సెంటర్లో బరువు ,ఎత్తుకొలతలు చేసే విధానాన్ని పరిశీలించారు. అనం తరం బరువు తక్కువ ఉన్న పిల్లల ఇంటికి వెళ్లి అమృతం పథకంపై వివరిం చారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి : ఎంపీడీఓ

ఊట్కూర్ : మన ఊరు మనబడి పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో కాళ్లప్ప అన్నారు సోమవారం మండలంలోని ఎడవల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు . అలాగే మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి పనుల్లో భాగంగా ఫీడర్ ఛానల్ పనులను ఎంపీడీవో కాళ్లప్ప పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరలో పనిలో పాల్గొంటే ఎక్కువ కూలి వచ్చే అవకాశం ఉందని సూచించారు.

రైతులకు రూ. లక్షా రుణమాఫీ చేయాలి

మిడ్జిల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. లక్షా రుణమాఫీ చేస్తానని హామీఇచ్చి నేటివరకు అమలు చేయలేదని మాఫీ చేయాలని కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ తిరుపతమ్మ, రవీందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ వల్ల రైతులకు కలిగిన ఇబ్బందులను వెంటనే పరిష్కరించి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణలో వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉప తాసిల్దార్ ఆర్ఐ రామాంజనేయులకు వేశారు. అదేవిధంగా రైతులకు 24 గంటల కరెంటును అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మండల ఏఈకి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తా సిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉప తాసిల్దార్ గీతారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ప్రభా కర్‌గౌడ్, దళిత మోర్చా జిల్లా నాయకుడు కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఉమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భీమయ్య, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రజిత, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మహేంద్రచారి, ప్రధాన కార్యదర్శి దొడల లాలుయాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధా న కార్యదర్శి మహేష్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు రవీందర్, సుకుమార్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి బడ్జెట్లో నిధులు పెంచి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధిహామీకి 40శాతం నిధులు తగ్గించడం దారుణమన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 94వేల కోట్లు కేటాయిస్తే ఈ సంవ త్సరం 63వే లకు కుదించడం కూలీలను పనులకు దూరం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధికూలీ డబ్బులు కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. తక్షణమే నిధులుపెంచి కూలీలకు పెండింగ్ డబ్బులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో తల పెట్టిన ర్యాలీని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి జగన్, ఉపా ధ్యక్షుడు హన్మంతు, రాములు, సహాయ కార్యదర్శి భగవత్, కురుమూర్తి, సాయి లు, మైబు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

• మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహిళలు పురుషుల కంటే ఏ అంశంలోనూ తక్కువ కాదని అన్ని రంగాల్లోనూ సమానమేనని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద తెలిపారు. స్వశక్తితో మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆమె ఆకాంక్షించారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన గిరిజా మాత ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి జరుగుతోందని ఆమె తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వం టి పథకాలతో పాటు కేసీఆర్ కిట్ ఎంతో ప్రత్యేకమైన కార్యక్రమాలన్నారు. స మాజంలో మహిళలు, చిన్నారుల పట్ల వేధింపులు పెరిగిపోతున్నాయని ఈ అం శంపై మన పిల్లలకు అవగాహన కలిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అందరూ కృషి చేయాలని కో రారు. అదేవిధంగా స్త్రీలపై హింస, వేధింపులు, అఘాయిత్యాల ప్రవృత్తి మహిళల సాధికారతకు గొడ్డలి పెట్టులాంటిదని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ కె. పార్వతి అభివర్ణించారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శానిటేషన్ సెక్యూరిటీ మహిళ సిబ్బందికి స్పూన్, రన్నింగ్, కుర్చీ, తాడు లాగే లాంటి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథి హాజరైన ప్రొఫెసర్ కే. పార్వతి మాట్లాడుతూ విష సంస్కృతి ప్రభావం నేటి సమాజంపై తీవ్రంగా ప్రత్యక్షంగా పరోక్షంగా యువతీ యువకుల మెదళ్లను కల్మషం చేస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు జ్యోతి, గిరిజా మాత ఉ మెన్స్ క్లబ్ చైర్మన్ పుణ్యవతి, అధ్యక్షురాలు సుప్రియ, కార్యదర్శి ప్రభ, కో- శాధికారి రితిక, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి. సురేష్, బ్రాంచ్ కోశాధికారి ఎస్ దేవానంద్, నాయకులు కార్మికులు నాగలక్ష్మి, యాదమ్మ, చిట్టెమ్మ,జంగమ్మ, మాధవి, నాగమ్మ,బాలమని, చందన, భీమమ్మ, సువర్ణ, రామకృష్ణ, విజయ మోహన్ రెడ్డి, సాయి ప్రకాష్, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి

• ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- మాగనూరు

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, పెండింగ్ కేసుల వివరాలను ఎస్సై ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతిరోజూ పోలీస్‌స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపుర్యకంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషిచేయాలని సూచించారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజాఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందేవిధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచొద్దని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల ను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐసీతయ్య, ఎస్సై నరేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడమే యూటీఎఫ్ లక్ష్యం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

ఎక్కడైతే విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావారవి అన్నారు. గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మహమ్మదాబాద్, కొమ్మిరెడ్డిపల్లి, గండీడ్, సల్కర్ పెట్, వెన్నచెడ్ ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసన మండలిలో విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల పక్షాన మండలిలో గొంతుకగా నికరంగా, నిజాయతీగా పనిచేసే వ్యక్తి పాపన్నగారి మాణిక్‌రెడ్డి గారని ప్రభుత్వ విద్యారంగంపై అవగాహన ఉన్నటువంటి వ్యక్తి సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఆదాయపు పన్ను, స్లాబ్ పెంచకపోవడంతో సగటు ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యూటీఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు శివరాం, మండల అధ్యక్షుడు వెంకటయ్య, గండీడ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, హన్వాడ మండల అధ్యక్షుడు కిష్టయ్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శిలు సాయన్న, సంపత్‌కుమార్, వేణుగోపాల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



బాధితకుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ -రాజాపూర్

మండలంలోని చోక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన మంచాల ఎల్లయ్య కుమార్తె శ్వేత వివాహానికి రూ. పదివేలను పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. అదేవిధంగా మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో కావలి అలివేల(38) అనారోగ్యంతో మృతిచెందారు.మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియలకోసం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో దొండ్లపల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, వార్డు మెంబెర్ మంచాల నర్సింహులు, మంచాల శాంతయ్య, మరాఠీ గోపాల్, నరిగే యాదయ్య మంచాల నర్సింహులు, మంచాల రాజు, మంచాల యాదయ్య,మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ శంకర్ నాయక్, కావలి శ్రీను, ఇస్తారయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, కావలి నారాయణ, యాదయ్య కదిరి నర్సింహులు ఉన్నారు.

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని సోమవారం హైమద్ చావుస్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అందుబాటులో తన అనుచరులతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, కేశవులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ అభ్యర్థి భుజంగరావును గెలిపించండి

• ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఎస్‌టీయూ అభ్యర్థి భుజంగరావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాఠశాలలో ఎస్టియూ అభ్యర్థి భుజంగారావు గెలుపుకు మద్దతు ఇవ్వాలని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి మండల నాయకులతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఓటు తమకున్న వజ్రాయుధం వంటి ఓటుతోనే! తలుచుకుంటేనే సాధ్యపడుతుందని శాసనమండలి చట్టసభకు ప్రశ్నించే గొంతుక భుజంగరావు చట్టసభకు పంపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భోజరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ - ధరూర్

ప్రభుత్వ శాఖల పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ,దరఖాస్తు చేసిన వారంలోపు సమస్యలను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, తాహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 118 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. వీటిలో 8 దరఖాస్తులు ఆసరా పెన్షన్ సమస్యలపై రాగా మిగతావి రేషన్, ఎక్సైజ్, భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు వారంలోపు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని, సమస్యలపై రెండు, మూడు వారాల నుంచి అదే దరఖాస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్‌డీఓ రాములు, ఏఓ యాదగిరి , జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
మంగళవారం 7 మార్చి 2023



ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ - వనపర్తి

ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ఎల్. బీ. ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం ఐ డీ ఓ సీ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 40 దరఖాస్తులను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే సంబంధిత శాఖలు పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్. డీ. ఓ. పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 15 మంది ఫిర్యాదుదారులు వచ్చారని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరి తగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి 5 భూ సంబంధిత , 4 భార్యాభర్తలకు సంబంధించి, 6 పరస్పర కొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

నత్తనడకన పనులు..!

- జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణపనులు
- కోటి రూపాయలతో కొనసాగుతున్న పనులు



నవ తెలంగాణ - వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోనే విద్యాకేంద్రంగా వనపర్తికి మంచి పేరుప్రఖ్యాతలున్నాయి. అలాంటిది ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట య్యాక వనపర్తి జిల్లా కేంద్రంగా అవతరించింది. ఈ నేప థ్యంలో వనపర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంక ల్పంతో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో అన్ని శాఖలకు భవనాలు ఏర్పాట వుతున్నాయి. అందులో భాగం గానే విద్యాకేంద్రంగా విరాజి ల్లుతున్న వనపర్తిలో శాఖ గ్రంథాలయం నుంచి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అడు గులు పడ్డాయి. కోటి రూపాయలతో భవన నిర్మాణ పనులు ప్రారంభమై రెండేళ్లు గడుస్తోంది. పనులు కొనసాగుతూనే ఉన్నాయి.

కోటితో కొత్త భవనం..

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వల్లబ్‌నగర్ ప్రాంతంలో నూతన జిల్లా గ్రంథాలయ భవనం నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అప్పటి కలెక్టర్ స్వేతా మహంతి 20 గుంటల భూమిని కేటాయించారు. కోటి రూపాయల అంచనాతో భవన నిర్మాణం కోసం రాజా రామ్మోహన్‌రావు ట్రస్టు నుంచి రూ.50 లక్షలను సేకరించారు. గ్రంథాలయాల సంస్థ ఫండ్ నుంచి రూ.30 లక్షలు కేటాయించారు. మంత్రి నిరంజ న్‌రెడ్డి సహకారంతో మినరల్ ఫౌండేషన్ ట్రస్టు నుంచి మరో 30 లక్షలు కేటాయింపజేశారు. ఇందులో రూ.20 లక్షలు భ వన నిర్మాణానికి, రూ.10 లక్షలు ఫర్నీచర్, పుస్తకాల కోసం కేటాయించారు. ఈ నిధుల కేటాయింపుతో బిల్డింగ్ నిర్మాణ పనులు సగం పూర్తయ్యాయి. 4000 గజాల్లో రెండేళ్ల క్రితం చేపట్టిన భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

లైబ్రేరియన్ల సమస్య ..

నిరుద్యోగులు,విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొంది ంచడంలో కేంద్ర బిందువుగా పని చేయాల్సిన జిల్లా,శాఖా గ్రంథాలయాలు నేడు సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్నాయి. రాష్ట్రం ఏర్పాటయ్యాక వీటి ఆలనా.. పాలనా చూసే లైబ్రేరియన్ల సమస్య తీవ్రమైంది. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాల్లో కొత్తగా లైబ్రేరియన్లను నియమిం చకపోవడం సమస్య తీవ్రతను పెంచుతోంది. జిల్లాలో తొ మ్మిది మండలాల్లో మాత్రమే శాఖా గ్రంథాలయా లున్నాయి. కొత్తగా ఏర్పాటైన చిన్నంబావి, అమరచింత, రేవల్లి మండలాల్లో గ్రంథాలయాలు లేవు. కొత్త మండ లాలుగా ఏర్పడిన కేంద్రాల్లో శాఖా గ్రంథాలయాలు లేక నిరుద్యోగులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. గ్రామీణ గ్రంథాలయాల ఏర్పా టు సంగతే మరిచిపోయింది. ఈ పరిస్థితి ఒక్క వనపర్తి జిల్లాలోనే కాక రాష్ట్రమంతటా ప్రధాన సమస్యగా మారింది.

త్వరలో భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తాం



జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జిల్లా గ్రంథాలయ భవనం పనులు త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రారంభిస్తాం. గతం మాదిరిగానే పాఠకులకు కంప్యూటర్ల వినియోగానికి ప్రత్యేక భవనం ఏర్పాటయ్యాక ట్రైనర్‌ను నియమిస్తాం. నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలను తెప్పించాం. ఇంకా ఆన్ డిమాండ్ పుస్తకాలను తెప్పిస్తాం. విద్యార్థులు, విద్యావంతులందరికీ గ్రంథాలయాలను అందుబాటులోకి తెస్తాం.

- బొలెమోని లక్ష్మయ్య, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్, వనపర్తి.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

వనపర్తి : ఈ నెల 13న జరిగే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబం ధించిన ఎన్నికల సిబ్బందికి రెండో విడుత శిక్షణ ఇచ్చినట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఐడీఓసీ మందిరంలో సోమవారం మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో 1335 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించు కోనున్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్ లో వినియోగంపై వారికి ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మధు కర్, రవీంద్రబాబు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐపై ఎస్పీకి ఫిర్యాదు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన శివ కుమార్ యాదవ్‌ను కొట్టిన కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిపై, ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఎస్పీ రక్షిత కె మూర్తికి సోమవారం అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ యాదవ్ ఒక గ్రూపులో వచ్చిన మెసేజ్ ను ఇంకొక గ్రూపులో షేర్ చేయడం వల్ల వచ్చిన ఇబ్బందులతో గ్రామంలో ఒ వ్యక్తి అత్యుత్సాహంతో తమ వర్గపోరును పెంచడానికి ఫిర్యాదు చేసి శివయాదవ్‌ను కొట్టించాడని తెలి పారు. ఫిర్యాదును పరిశీలన చేయకుండా అరెస్టు చేసి కొట్టడం అనైతిక చర్య గా అభివర్ణించారు.సీఐ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, జానంపేట రాములు, రాజనగరం రాజేష్, చెన్నకేశవులు, వైఎస్ఆర్టీపీసతీష్, మనిగిల్లగ్రామస్తుడుశివ , రాములు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఫిర్యాదు ..

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన శివకుమార్‌ను కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్లో అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించినందుకు గా ను బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ను సోమవారం ఢిల్లీలోని జాతీయ బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ హన్స రాం గంగారంను బాధితుడు శివతో కలిసి ఫిర్యాదు చేశారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని దీనిపై జిల్లా ఎస్పీకి డిజిపికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో జాతీయ బీసీ కమిషన్ను ఆశ్రయించడం జరిగిందని రిమాండ్ రిపోర్టు దినపత్రికల క్లిప్పింగులను జతపరిచి ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలీసు కేసులకు భయపడే ప్రసక్తే లేదని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూర్ :ఆత్మకూరు మున్సిపాలిటీలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎనుముల కిషోర్ , ఉపాధ్యక్షుడిగా మాల రవీందర్ ,నవీన్, రేవల్లి శ్రీనివాసులు జనరల్ సెక్రెటరీగా అశోక్, కోశాధికారి శివ , జయంట్ సెక్రటరీగా అశోక సిద్ధు ,ప్రచార కార్యదర్శి రవి ప్రకాష్ చిన్న మహేష్ , ప్రకాష్, గౌరవ అధ్యక్షులుగా బాల మణి, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా పాపారాయుడు ,లింగన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు ,ఎంఆర్పీఎస్ నాయకులు అజ్జపాగ లక్ష్మణ్, దండు శీను, కట్టలమండిరాజు, సోంబాబు ,ఘనపురం శ్రీను, పట్నం కురుమూర్తి కర్రి శ్రీను భగవంతు ,దండు రామకృష్ణ బోరెల్లి రాము, భగవంతు ,అశోక్ ,మరియు అంబేద్కర్ సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



ఆత్మకూర్ : మండలంలోని రేచింతల గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, మంత్రి తారక రామారావు , ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమ వారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఎంపీటీసీ అలివేలు బీసన్న ,గొల్ల తిరుపతన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటన్న ,సామేలు, వార్డు మెంబర్ బొగ్గు భాస్కర్, లక్ష్మణరావు తెలుగు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం

ఆత్మకూరు : పట్టణంలోని శివాజీ నగర్‌లో గల ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో సోమవారం తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ శరత్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. చేతులు శుభ్రంగా కడుకోవాలని, రోగాల బారిన పడకుండా త గు జాగ్రత్తలు తీసుకోవాలనివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కా ర్యక్రమంలో వైద్య సిబ్బంది అయ్యప్పన్ , సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆరో గ్య కార్యకర్తలు నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు నరసమ్మ, వసతి గృహ సంక్షేమ అధికారి రఫిక్, వసతి గృహ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేరణ తరగతులు

ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి : ఏఎంఓ

వీపనగండ్ల : ప్రేరణ తరగతులు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొ ందిస్తాయని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది అన్నారు. మండలంలోని తూంకుంట గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంఓ ,ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సమ యాన్ని సద్వినియోగం చేసుకొని చదివినప్పుడే మంచి ఫలితాలు సాధిం చగలరని సూచించారు.ప్రేరణ తరగతుల్లో విషయ నిపుణులు సూచించిన సలహాలు,సూచనలు పాటిస్తూ విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని సూచి ంచారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్, సీఆర్పీ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సబ్జెక్ట్ నిపుణులు కేశవులు, చంద్రశేఖర్ ,శ్రీనివాస మూర్తి , శ్రీధర్, భానుచందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దమందడి : బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఎంపీపీ మెగారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. పాముకాటుకు గురై విద్యార్థి బోయ లావణ్య (11) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి రూ.ఐదువేల ఆర్థికసహాయం అందజేశారు.అలాగే స్థానిక సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి , నాయకులు బాధిత కుటుం బాన్ని పరామర్శించారు.ఇటీవల స్వయంపరిపాలన దినోత్సవంలో విద్యార్థిని పాధ్యాయురాలిగా వ్యవహరించి ఒకరోజు తోటివిద్యార్థులకు పాఠాలు బోధించినట్లు గ్రామస్తులు తెలిపారు.

హోలీని శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

పానగల్ : హోలీ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని పాన్‌గల్ ఎస్ఐ నాగన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. ర్యాలీలో ఎటువంటి పార్టీలకు సంబంధి ంచిన స్లోగన్స్ , ఎవరి మీద బలవంతంగా రంగులు చల్ల రాదని సూచి ంచారు. రోడ్లుపై వెళ్లే వాహన దారులకి ఆటకం కలిగించరాదన్నారు. సాంప్రదాయ రీతిలో హోలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు



ఆత్మకూరు : ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు కోరారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవనంలో జరిగిన మండల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాల నిర్వీర్యం చేసి రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించకపోవడం లాంటి నిర్ణయాలు తీసుకోవడం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని ఎద్దేవాచేశారు. కార్మిక చట్టాలను తగ్గించడం కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించేందుకు నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చారనివిమర్శించారు. విద్యుత్ సవరణ చట్టం 2022ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)బలపరిచి ఉచితబియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేయాలన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నెలకు కనీస వేతనం రూ.26వేలు, కనీస పించన్ రూ.10వేలు ఇవ్వాలని అన్నారు. అటవీ హక్కులపై దాడులను ఆపి అటవీ భూములను సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్, కిరోసిన్, డీజిల్, పెట్రోల్ ధరలపై కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాలని అప్పుడే ఆయా రాష్ట్రాలు సైతం తగ్గించుకునేందుకు ముందుకు రాగలరని హితవు పలికారు. ఏడాదికి ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు,200 పనిరోజులు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 58 ,59ను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న పేద వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆరు లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు. చలో ఢిల్లీ విజయవంతం జిల్లా మండల స్థాయిలో సదస్సులు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కార్మిక కర్షక వ్యవసాయ కార్మికుల కోసం పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్ రేడ్డి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సీఐటీయూ జిల్లా సహకార దర్శి ఆర్యన్ రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి బి వెంకటేష్ ఆర్ వెంకట్రాములు, ఏ బుచ్చన్న, మోహన్ హరికృష్ణ ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు జీవనోపాధి కల్పించాలని వినతి



కొత్తకోట : మండలంలోని కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్‌లో చేపలు పట్టుకొని జీవనో పాధి పొందేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ కానాయపల్లి ముదిరాజుల సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసులు, కొత్త చంద్రయ్యలు మత్స్యశాఖ ఎడీకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు కొంతమంది అనుచరులతో కలిసి మా గ్రామ శంకర సముద్రంలో చేపలు పట్టు టకు ఆంధ్రవాళ్లకు కాంట్రాక్టు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ గ్రామ ముది రాజుల సంఘం తీర్మానం లేకుండా కాంట్రాక్టు అప్ప గించడం సబబు కాదని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధి కోసం ఉచితంగా చేపపిల్లలు ఆయా చెరువుల్లో వదిలితే మండల కమిటీ కమిషన్లకు కక్కుర్తి పడి ఆంధ్రవాళ్లకు కాంట్రాక్టులు ఇస్తున్నాడని వివరించారు. కానాయపల్లి, నిర్వేన్, పాలెంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారని గ్రామస్తులకు అవకాశం కల్పించకుండాఆంధ్రవాళ్లకు ఇచ్చారని చెప్పారు. శంకరసముద్రం లీజును వెంటనే రద్దు చేయాలని అ న్నారు. కొత్త సభ్యత్వాలు వచ్చేవరకు ఎవరికి లీజుకు ఇవ్వరాదని చెప్పారు. కానాయపల్లి గ్రామం ముం పునకు గురైందని మాకు జీవనాధారం కోల్పో యామని చెప్పారు. ఇప్పుడైనా శంకర సముద్రంలో చేపలు పట్టుకొని జీవనోపాధి పొందలని చూస్తుండే మధ్యదళారులు మమ్మల్ని మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లీజును రద్దు చేసి కానాయపల్లి, నిర్వేన్ గ్రామస్తుల ముదిరాజ్ లకు చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే 18సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజులకు సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని కోరారు.

ఘనంగా మహిళా దినోత్సవం



కొత్తకోట : కొత్తకోట పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశపు హాల్లో ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలోసోమవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులుగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని పాల్గొ ని ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో మహిళలకు పెద్దపీట వేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుం డాలని మహిళలు వంటింటికీ పరిమితం కాదు అని ఈనాటి మహిళలు నిరూపి స్తున్నారని అన్నారు. రాజకీయంగా, విద్యా ఉద్యోగాల్లో మహి ళలలే ఎక్కువగా ఉన్నారని అన్నారు. మహిళ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేసిన ఎంపీపీ గుంత మౌనికను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయా విభా గాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ, సంధ్య, మహేశ్వరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ, సర్పంచులు సంధ్య, దేవి, మన్నెమ్మ అధికారులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బెదిరింపులకు గురిచేయడం తగదు

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన డాక్టర్ చెరుకు సుధాకర్‌పై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బెదిరింపులను తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ బాషా ఖండించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవీలో ఉండి రౌడీలా బెదిరింపులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ చెరుకు సుధాకర్ అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి అని, ఉద్యమం కోసం పోరాడుతున్న సందర్భంలో పీడీ యాక్ట్ పెట్టి జైల్లో నిర్బంధించిన వెనకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు పోరాటం చేసినవ్యక్తిని పదవీ, ధనబలంతో బెదిరింపులకు గురిచేయడం సరికాదని అన్నారు. బాధ్యతాయుతమైన పదవీలో ఉండి గుండాల వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఆయన బెదిరింపులను తెలంగాణ జన సమితి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

అందుబాటులో గడ్డి విత్తనాలు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని పశు వైద్య కార్యాలయంలో ఎస్ ఎస్‌జీ 898 రకం పశుగ్రాసం గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ శ్యామ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. పశుగ్రాసం కోసం అవసరమైన ఆయా గ్రామాలు రైతులు ఆధార్ కార్డు తీసుకువచ్చి కార్యాలయంలో సబ్సిడీపై గడ్డి విత్తనాలు తీసుకో వెళ్లాలని ఆయన సూచించారు.

కమిషన్లకే పరిమితం : సతీష్‌యాదవ్

వనపర్తి రూరల్ : వనపర్తిలో కొందరు ప్రజాప్రతినిధులు, అధి కారులు కమిషన్లకు పరిమితమయ్యారని అఖిల పక్షం ఐక్యవేదిక అధ్యక్షు డు సతీష్‌యాదవ్ విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతకోటకు వెళ్లే దారిలో ఉన్న పట్టణవాసుల ఆహ్వానం మేరకు అఖిలపక్ష ఐక్యవేదిక తరపున వెళ్లి పరిశీలించామని తెలిపారు. రోడ్డు వెడల్పు పేరుతో కొందరు అధికారులు కొందరు ప్రజాప్రతినిధులు ప్రజలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వనపర్తి జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి రోడ్డు పరిశీలనకు వచ్చి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలను దోచుకుంటున్న వ్యవహారాలకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లేనిచో వనపర్తి లో అఖిలపక్ష ఐక్యవేదిక తరపున రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. వనపర్తి బంద్ కూడా చేపడతామని పేర్కొన్నారు. ప్రజాసంఘర్షణ 2 దీక్షను చేపడతామని తెలిపారు. కార్యక్ర మంలో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్‌తో పాటు, అఖిలపక్ష ఐక్యవేదిక ఉపా ధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నా యుడు, వైయస్సార్ టి.పి సతీష్, రాజనగరం రాజేష్, చెన్నకేశవులు, బల మూరి రామ్మూర్తి, పూరి సురేష్ శెట్టి, సీపీఐ కార్యదర్శి రమేష్, బాలు, రవి, మురళి, తిరుపతయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

- న్యాయ సేవాధికార సంస్థ జిల్లా సభ్యులు



వనపర్తి : చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా సభ్యులు ఉత్తరయ్య, కృష్ణయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి వద్ద జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నేషనల్ వుమెన్ కమిషన్ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహహింస ఆస్తిలో హక్కు వరకట్న నిషేధం, బాలికలపై అత్యాచారాలు నివారణ కోసం ఫోక్సో మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయని, వాటిని మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. అవగాహనతోనే మహిళలు తమ సమస్యలను అధిగమిస్తారని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా మహిళలు, బాలికలకు ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు, న్యాయవాదులు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కొత్తకోట : మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఎంఈఓగా గగన, హెచ్ఎంగా అలేఖ్య ఒక్కరోజు విధులునిర్వహించారని హెచ్ఎం జ్యోత్స్న తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఒకరోజు టీచర్ విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, ఉపాధ్యాయురాలు అశ్విని, కృష్ణవేణి, గీత, పుష్పాలత, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్గా సమీనా ,డీఈవోగా వైష్ణవి, ఎంఈఓగా నవీన్, హెచ్ఎంగా ఎం, ప్రవళిక, 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు , ఉపాధ్యాయులు బీచుపల్లి కొండలయ్య , వెంకటయ్య, రాములు , భాస్కర్ , సుజాత పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



కొత్తకోట : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా ఎంపికై కొత్తకోట మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన శుభ సంద ర్భంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ వనపర్తి జిల్లా అధ్య క్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, కొండా రెడ్డి, హోటల్ రాము లుయాదవ్,పద్మ అయ్యన్న,ఖాజా మైనో ద్దిన్,ఎరుకలి తిరు పతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,తాహెసీన్ వహీద్ అలీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు సుభాష్,బిఆర్ఎస్ నేతలు వినోద్ సాగర్,6వవార్డుకు చెందిన షెక్సీ రవికుమార్, కార్తిక్ పాల్గొన్నారు.

వివిధ అభివృద్ధి పనుల పరిశీలన

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం పరిశీలించారు.15వ వార్డులో డీసీఎం షబ్బీర్ ఇంటి ముందు కొనసాగిన సిమెంట్ రోడ్డు పనులతో పాటు ఉర్దూ మీడియం, బాలుర పాఠ శాలలో జరిగిన మన బస్తీ.. మన బడి కార్యక్రమంలో జరిగిన అభివృద్ధి పను లను పరిశీలించారు.అనంతరం వివిధ వార్డులలో జరుగుతున్న పనులను పరిశీలించి పట్టణ స్వాగత వెల్కమ్ బోర్డు పనులకు సంబంధించిన స్థల పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజా మైనోద్దిన్, పద్మ అయ్యన్న,కొండారెడ్డి, ఎరుకలి తిరుపతయ్య,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,బీఆర్ఎస్ నాయకులు వినోద్ సాగర్,డీసీఎం షబ్బీర్, 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండీసాధిక్, షకీల్, ఉర్దూ మీడియం స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆజం మెల్సి సాబ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయండి

• జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



నారాయణపేట టౌన్ : మహిళా సంఘాల నాయకులుగా పనిచేస్తున్న వీఓఏలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని సాధారణ భీమాతో పాటు ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఐకేపీ వీవో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భీమేష్ ,జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం కోరారు. పేట జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు జరుగు నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. మార్చి 16, 17, 18 తేదీలలో జరిగే టోకెన్ సమ్మెలో జిల్లాలోని వీవోఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మూడు రోజుల సమ్మెపై డీఆర్డీఏ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంధం శంకర్ ,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను సందర్శించిన ఎమ్మెల్యే

ఉండవల్లి : పేద విద్యార్థులకు విద్య కోసం సాంఘిక సంక్షేమ జ్యోతిరావు పూలే వంటి గురుకులం ఏర్పాటు చేసినట్లు అక్కడ సక్రమంగా సమస్యలు తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే అబ్రహం ప్రత్యక్షంగా సందర్శించారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే గురుకుల బాలురు. పుల్లూరు లోని బాలికల జ్యోతిరావు పూలే గురుకులాని సందర్శించి అక్కడ విద్యార్థుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. విద్యార్థులకు విద్యాబోధనలు ఎలా సాగుతున్నాయని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గురు కుల ద్వారా విద్య కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి బాలికల చదువు కోసం తోడ్పాటు అందిస్తుందన్నారు. ఉన్నత స్థాయి చేరేందుకు చక్కని అవకాశం ఉన్నదని తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్ర మంలో అయా పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎమ్మె ల్యే అనుచరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



గట్టు : వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని జర్నలిస్టులు తాహసీల్దార్ మహమ్మద్ అమ్మద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గట్టు మండలంలో వివిధ దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేకపోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ,డబుల్ బెడ్ రూమ్ అందజేస్తామని తెలిపిన విషయం ప్రకారం ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. ఇళ్ల స్థలాలు కేటాయించడ ంతోపాటు ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యలు పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన తాహసీల్దార్ జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం కలెక్టర్ తో చర్చించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల వర్కింగ్‌జర్నలిస్టులు...ఆరగిద్దచారి,శ్రీకాంత్, మాచర్ల నర్సింహా పాల్గొన్నారు.

జీసీడీఓపై విచారణ జరిపించాలి : బీఎస్పీ

మరికల్ : మన ఊరు మనబడి పరిశీలనకు వచ్చిన తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేనకు బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ధన్వాడ కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై మాట్లాడిన బీఎస్పీ నాయకులపై పోలీసు కేసు పెట్టించిన జీసీడీఓ పద్మ నళిని, కస్తూర్బా ఎస్ఓ గంగమ్మపై విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేనకు మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్తూర్బా బాలిక వసతిగృహంలో విద్యార్థులకు తాగటానికి మంచి నీళ్ల కూడా ఇవ్వ కుండా, పరిసరాలు దుర్గంధంతో ఉండడంతో గత నెలలో బీఎస్పీ నాయ కులు పరిశీలిస్తే రాజకీయ నాయకుల సూచనలతో బీఎస్పీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడమెంటని ప్రశ్నించారు. గతంలో అధికార పార్టీ నాయకులు వసతి గృహంలోకి ప్రవేశించి రాత్రి వేళల్లో నానా హంగామా చేశారని మరి వారిపై ఎందుకు కేసులు నమోదు చేయలేదన్నారు. అధికార పార్టీ నాయకులకు ఇక న్యాయం సమస్యలపై ప్రశ్నిస్తే బీఎస్పీ నాయకులపై కేసులు పెడతారా అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్,వెంకటయ్య యాదవ్,బాల్ చందర్ పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపరాదు : ట్రాఫిక్ ఎస్సై



ధరూర్ : గద్వాల :మైనర్లు వాహనాలు నడపరాదని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ పరిధిలో తన ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండని మైనర్లు నడపరాదని, 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపి తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ రోడ్లు దాటొద్దని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వాహన దారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ తో మాట్లాడిన సిగ్నల్ దగ్గర జంపింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ చేసిన ఆటోమేటిక్ గా సీసీ కెమెరాలు నమోదు అవుతుందని జరిమానా విధిస్తామన్నారు.ఈ విషయాన్ని ప్రతి వాహనదారులు గమనించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. ఎలాంటి వాహన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబంది ఎం రామకృష్ణ, శివకుమార్, కృష్ణ నాయుడు పాల్గొన్నారు.

ఎస్.తిరుమలేష్ కు సన్మానం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎస్.తిరుమలేష్‌ను శాలువాతో సన్మానించారు. జోగులాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన మండల కమిటీ ఎన్నిక సందర్భంగా బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర పై బిజ్వారం ఎస్. తిరుమలేష్ గాయకుడిగా పాల్గొన్నందుకు ఆయన్ని సన్మానించినట్లు తెలిపారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : కలెక్టర్



ధరూర్ : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి ఆశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అభిప్రాయపడ్డారు. ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా కష్టించే మహిళలు ఎందులోనూ తక్కువ కామనే విధంగా వారి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో మహిళలకు, గర్భిణీలకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. విద్యార్థినులు చదువే ఆయుధంగా పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులు చదువును మధ్యలో నిలిపివేయకుండా అలాగే కొనసాగించి ఉన్నత పదవులు సాధించాలని అన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

• తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్



మరికల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రారంభించిన పనుల్లో వేగం పెంచాలని ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన అన్నారు. సోమవారం మండలం తో పాటు, తిలేర్ ఎంపీపీ ఎస్, మరికల్ ఎంపీపీ ఎస్, జెడ్పిహెచ్ఎస్, గర్ల్స్, పాఠశాల గదులను, పరిశీలించి తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను చదివించి ప్రశ్నలు అడిగి జవాబు రాబట్టారు. విద్యార్థులపై శ్రద్ధ పెంచాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం చేయాల్సిన పనులు జాప్యం లేకుండా విద్యుత్, ఫ్లోరింగ్, మురుగుదొడ్లు , ప్రహరీ నిర్మాణ పనులు, తదితర వాటికని తక్షణం పూర్తి చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంబడి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిటల్, డీపీఓ మురళి, ఎంపీడీవో యశోదమ్మ, తాహసీల్దార్ రామకోటి, ఎంపీఓ బాలాజీ ,ఆర్ఐ సుధాకర్ రెడ్డి, హెచ్ఎం మనోరంజని, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ రూల్స్ బ్రేక్ చేస్తే చర్యలు : డీఎంహెచ్‌వో



అయిజ : అయిజ, ప్రైవేట్ నర్సింగ్ హెూమ్స్, ల్యాబ్స్ మెడికల్ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల డీఎంహెచ్ వో శశికళ హెచ్చరించారు. ఇటీవల పట్టణంలోని సన్ రైజ్ నర్సింగ్ హెూమ్‌లో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని సోమవారం పట్టణంలో పర్యటించి పలు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సస్ రైజ్ హాస్పటల్ ను విజిట్ చేసి ఇన్ పేషెంట్స్, ఔట్ పేషెంట్స్, స్కానింగ్, తదితర ధరల పట్టిక, హాస్పిటల్ రికార్డులు పరిశీలించారు.అనంతరం డాక్టర్ విశోక్ తో సమావేశమై జరిగిన సంఘటన పై ఆరా తీశారు. పేషంట్లకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. ఆస్పత్రి నిర్వహణపై హరిపోయి విచారణ చేసి నివేదిక కలెక్షన్ కు అందసామని మీడియాకు పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని మీడియాకు తెలిపారు. అనంతరం పట్టణంలోని బస్తీ దవఖానా పరిశీలించి వసతులపై ఆరా తీశారు. బస్తీ దవఖానలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీహెచ్ సీ డాక్టర్ కు సూచించారు.

పోలీసులు జవాబుదారీగా పని చేయాలి : ఎస్పీ



కృష్ణ : పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ మంచి పేరు సంపాదించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కృష్ణ పోలీస్ స్టేషన్ న ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు పెండింగ్ కేసుల వివరాలను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వాళ్ల సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని అన్నారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా అందరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి కేసు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని వివరించారు. శాంతి భద్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని వివరించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ సీతయ్య, కృష్ణ ఎస్సై విజయభాస్కర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సాఫీగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - ఉండవెల్లి

మండలంలోని సమస్యలు పరిష్కార దిశగా ఉండాల్సిన గౌరవ ఎంపీటీసీల సమస్యలు కొలిక్కి రాకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం సాఫీగా జరిగింది. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవం ఎంపీటీసీలు ఎండాకాలంలో ఎండ తీవ్రతంబట్టి నీటి సమస్య లేకుండా హరితహారం మొక్కలు ఎండిపోకుండా చూడాలని కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి బిల్లులు పూర్తి శాతం చెల్లించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీలోని నర్సరీలను మొక్కలు వాడిపోకుండా ఉండేందుకు షెడ్లను ఏర్పాటుచేసే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలనీ సభ దృష్టిక తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేవన్న , మండల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్దకల్ : మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎస్సై ఆర్. శేఖర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్సై పుట్టినరోజు సందర్భంగా మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగర్ దొడ్డి సవరన్న, ఎంపీటీసీ నరసింహులు, వుప్ర నరసింహులు, పరుశరాముడు, గంగన్న తదితర వార్డు మెంబర్లు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నేడు తిమ్మప్ప స్వామి ఆలయంలో కల్యాణోత్సవం

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణాధికారి సత్య చంద్రారెడ్డి తెలిపారు.

తరగతి గదిలో విద్యార్థిని బలవర్మరణం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూలు జిల్లా, అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల తరగతిగదిలో సోమవారం సాయంత్రం ఎవరు లేని సమయంలో నిఖిత 7వ తరగతి విద్యార్థిని ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక స్వగ్రామం పదర మండలం, వంకేశ్వరం గ్రామస్తురాలు. అమ్రాబాద్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఆత్మహత్యకు దారి తీసిన కారణాలు తెలియాల్సి ఉంది.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు

మరికల్ : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కళాబృందం సభ్యులు సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. మండల కేంద్రంలోని సంత బజార్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే సంతలో రద్దీగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున కొనుగోలు, విక్రయాలు చేసే సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సంత బజార్లో రద్దీ ఉండటం వల్ల జేబు దొంగలు,సెల్ఫోన్ల, దొంగతనాలు, మెడలో బంగారు చైన్లు ,పర్సులు తదితర వాటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరిపైన అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు..ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రముత్తంగా ఉండాలని సైబర్ నేరాలు చూపి మోసపూరిత ఆశలకు గురికావద్దని పేర్కొన్నారు. తక్కువ ధరకే వస్తువులు దొరుకుతున్నాయని ఆన్లైన్లో తీసు కోరాదని, లోన్ ఆప్స్ వల్ల ముప్పు ఉంటుందని, ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా రుణాలు తీసుకోరాదనీ ప్రజలకు కళా బృం దం ద్వారా ప్రజలకు వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కంప్లైంట్ చేయా లని ,డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లోని పోలీసు స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ బాబు, కానిస్టేబుల్స్ సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుఖ్య నాయక్ ప్రజలు పాల్గొన్నారు.

ఇన్చార్జి కలెక్టర్‌గా ..

అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

వనపర్తి : వనపర్తి జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న తేజస్ నంద్ లాల్ పవార్ మహారాష్ట్రలో సొంత పనుల నిమిత్తం సెలవు పై మహారాష్ట్రకు వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇన్చార్జి కలెక్టర్‌గా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను నియమించినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 22 వరకు ఇన్చార్జి కలెక్టర్ గా వ్యవహరిస్తారని తెలిపారు.

అభిమానుల మధ్య ఎస్సై జన్మదినం

మల్దకల్ : మల్దకల్ ఎస్ఐగా పనిచేస్తున్న ఆర్ శేఖర్ జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రవి ప్రకాష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.